నిద్రపోతున్న నిఘా నేత్రాలు

- మరమ్మతులకు గురైన సీసీ కెమెరాలు
- పేట్రేగిపోతున్న దొంగలు, విచ్చలవిడిగా అసాంఘిక కార్యకలాపాలు
- రాత్రిళ్లు ఆకతాయిల ఇష్టారాజ్యం



అశ్వాపురంలో పని చేయని సీసీ కెమెరా

అశ్వాపురం: మండల కేంద్రంలో సీసీ కెమెరాలు పని చేయడం లేదు. నిఘా నేత్రాలు నిద్ర పోతుండటంతో దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారు పోలీసుల నుంచి సులువుగా తప్పించుకుంటున్నారు.

గతంలో మండల కేంద్రంలో ప్రధాన సెంటర్‌లో పలు చోట్ల, కూరగాయల మార్కెట్ ఏరియాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అవి కొంత కాలం పని చేసినా అనంతరం వాటి నిర్వహణ పట్టించుకోకపోవడంతో మూలనపడ్డాయి. దీంతో మండల కేంద్రంలో గత కొంత కాలంగా ఎక్కడా సీసీ కెమెరాలు పని చేయడం లేదు. ఫలితంగా మండల కేంద్రంలో దొంగతనాలు జరుగుతున్నాయి. ప్రతి సోమవారం జరిగే వారపు సంతలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి. రాత్రి సమయాల్లో ఆకతాయిలు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి మండల కేంద్రంలో సీసీ కెమెరాలకు మరమ్మతులు చేయించి నిఘా నేత్రాల నిర్వహణపై దృష్టి సారించాలని మండల కేంద్ర ప్రజలు కోరుతున్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ భూములు కాజేశారు..


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరుటౌన్: పినపాక నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు, ఫారెస్ట్ భూములు కంటికి కనిపించకుండా చేసి ప్రభుత్వ అవసరాలకు, నిర్మాణాలకు భూమి లేకుండా చేశారని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు పాయం వెంకటేశ్వర్లు ధ్వజమెత్తారు. బీఆర్‌ఎస్ పాలనలో మణుగూరు మున్సిపాలిటీని అభివృద్ధి చేసింది శూన్యమని అన్నారు. మున్సిపాలిటీలో 13 రోజుల గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమం పూర్తయింది. ఈ సందర్భంగా మంగళవారం కిన్నెర కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పలు గ్రామాల్లో రేషన్‌కార్డులు, సైడ్ డ్రెయిన్లు, లైట్ల సమస్యలు దర్శనమిస్తుంటే.. అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే రేగా కాంతారావు చెప్పున్నారని విమర్శించారు. చాలా గ్రామాల్లో తాగునీరు అందడం లేదని, రోడ్లన్నీ చెత్త కుప్పలుగా కనిపిస్తున్నాయని అన్నారు. సమావేశంలో నాయకులు వైస్ ఎంపీపీ కెవి.రావు, సామా శ్రీనివాసరెడ్డి, ఉపసర్పంచ్‌లు గోరంట్ల కనకయ్య, వెంకట్రావ్ గౌడ్, తరుణ్‌రెడ్డి, బాజి, సుబ్బారెడ్డి, పాల్వంచ రాములు, పాతూరి వెంకన్న, తిరుమలేశ్, చింతల కృష్ణ, మాదాడి రాజేశ్, నగేశ్, మహేశ్, మానస, అనిత, శ్యామల, పద్మ తదితరులు ఉన్నారు.

కంప్యూటర్ ఆపరేటర్ల సమ్మె నోటీస్

దమ్మపేట: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు, స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు పైడి వెంకటేశ్వరరావుకు మంగళవారం సమ్మె నోటీస్ అందజేశారు. జూనియర్ అసిస్టెంట్‌లకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పేస్కేలును, తమకూ వర్తింపజేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ మేరకు బుధవారం నుంచి సమ్మెను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అరేపల్లి సుబ్బారావు, మహలక్ష్మి, శివ, నాగు తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: తమ సమస్యల పరిష్కారానికి నేటి(బుధవారం) సమ్మె చేపట్టనున్నట్లు ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం బాధ్యులు స్థానిక ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ సీతారామరాజు, ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, మేజర్ పంచాయతీ ఈవో హరికృష్ణకు మంగళవారం నోటీసులను అందజేశారు. కార్యక్రమంలో ఆపరేటర్లు మనోహర్, వెంకట్, నాగలక్ష్మి, జ్యోతి పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్‌ఎంలు..

అశ్వాపురం: అక్టోబర్ 5 నుంచి తాము నిరవధిక సమ్మె చేయాలని నిర్ణయించుకున్నట్లు మండలంలోని సెకండ్ ఏఎన్‌ఎంలు మంగళవారం పీహెచ్‌సీలో వైద్యాధికారి సంకీర్తనకు, అశ్వాపురం తహసీల్దార్ కార్యాలయం సిబ్బందికి సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సెకండ్ ఏఎన్‌ఎంలు మాట్లాడుతూ.. గత నెల 16 నుండి ఈ నెల 3వ తేదీ వరకు నిరవధిక సమ్మె చేయగా ప్రభుత్వం సమస్యలు పరిష్కరిస్తామని త్రి సభ్య కమిటీ వేసి సమ్మె విరమింపజేసిందని, కాని నెల రోజులు కావస్తున్నా ఎలాంటి పరిష్కారం కాకపోవడంతో మరోమారు సమ్మెకు వెళ్తున్నట్లు తెలిపారు. సెకండ్ ఏఎన్‌ఎం అసోసియేషన్ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షురాలు కె.ఇందిర, భవాని, రాజ్యలక్ష్మి, శైలజ, రాజేశ్వరి, రాములమ్మ పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యాన వైద్యశిబిరాలు


శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న కాంతారావు

భద్రాచలంఅర్బన్/చర్లరూరల్: రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యాన మారుమూల గిరిజన గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారు. దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపాడు, అశ్వాపురంల్లో 50 వైద్యశిబిరాలు నిర్వహించాలనేది లక్ష్యం కాగా, ఇప్పటివరకు 12 శిబిరాలను దుమ్ముగూడెం మండలంలో నిర్వహించారు. మంగళవారం చర్ల మండలంలోని ఉయ్యాలమడుగు, చలమల గ్రామాల్లో శిబిరాలు ఏర్పాటుచేసి ప్రజలను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరాలను రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎల్.కాంతారావు పర్యవేక్షించగా రెడ్‌క్రాస్, లయన్స్ క్లబ్ బాధ్యులు, పీహెచ్‌సీల వైద్యులు వై.సూర్యనారాయణ, జి.రాజారెడ్డి, డాక్టర్ ఏఎస్ఆర్.చంద్రప్రసాద్, డాక్టర్ భానుప్రసాద్, కామేశ్వరరావు, డాక్టర్ సందీప్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ జి.పుల్లారెడ్డి, సూర్యనారాయణ, రవి పాల్గొన్నారు.

తునికాకు బోనస్ చెల్లించాలి

భద్రాచలంఅర్బన్: పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ వెంటనే ఇవ్వాలని సీపీఎం నియోజకవర్గ కోకన్వీనర్ కారం పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భద్రాచలం ఎఫ్ఓ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సంబంధిత ఫారెస్ట్ కార్యాలయం సూపరింటెండెంట్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కారం పుల్లయ్య మాట్లాడారు. పార్టీ నాయకులు నిమ్మల మధు, కొమరం చంటి, సరియం ప్రసాద్, కణి దారులు మడకం జోగయ్య, సోంది రాజు, కల్లూరి రామకృష్ణ, ఉబ్బ ముత్తయ్య, మడకం లక్ష్మి, సోడా శ్యాంబాబు, తోడం జోగారావు, పెనుబల్లి హరీష్, సున్నం కాంతారావు, కార్మికులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

తమ సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్లు చేస్తున్న సమ్మె మంగళవారం కొనసాగింది. సీఐటీయూ ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల్లో సమ్మె చేస్తుండగా.. పలు పార్టీల నాయకులు శిబిరాలను సందర్శించి తమ మద్దతు తెలిపారు. ప్రభుత్వం స్పందించే వరకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్


ములకలపల్లి: సమ్మెకు సంఘీభావం ప్రకటిస్తున్న గారీలక్ష్మి


చంద్రుగొండ: కొనసాగుతున్న ఆశావర్కర్ల దీక్ష


అన్నపురెడ్డిపల్లి: మాట్లాడుతున్న పిట్టల అర్జున్

పంచాయతీ ట్రాక్టర్ బోల్తా

అన్నపురెడ్డిపల్లి: మండలంలో పంచాయతీ ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పెంట్లం గ్రామశివారులోని పెంట్లం పంచాయతీకి చెందిన ట్రాక్టర్ పొలాల్లోకి దూసుకుపోయి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు. ట్రాక్టర్‌ను జేసీబీ సహాయంతో బయటకు తీశారు.

కుండపోత వర్షం

అశ్వారావుపేటరూరల్: అశ్వారావుపేటలో మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా కుండపోత వర్షం కురిసింది. ఉదయం నుంచి వాతావరణం చల్లబడి ఉండగా.. సాయంత్రం వేళలో దాదాపు రెండు గంటల పాటు భారీ వర్షం కురిసింది.

సుదర్శన హోమం

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలోని బాలాజీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం వైభవంగా సుదర్శన హోమం జరిపించారు. స్వామి వారికి సుప్రభాత సేవ, అర్చనలు, గోత్రనామార్చనలు తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయంలో అర్చకులు, ప్రసాదాచార్యుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా సుదర్శన హోమాన్ని జరిపించారు. జంగాల శ్రీనివాసరరావు, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ముస్లింలు

చంద్రుగొండ: మండలానికి చెందిన ముస్లిం మత పెద్దలు మంగళవారం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును కలిశారు. మండలకేంద్రం చంద్రుగొండలో షాదిఖానా మంజూరు చేయాలని, ఖబరస్తాన్‌కు ఫెన్సింగ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని మసీద్‌కమిటీ సదర్ యండి.షమీహుసేన్ ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దార వెంకటేశ్వరరావు, సూరా వెంకటేశ్వర్లు, యండి.రఫూఫ్, సజ్జాద్‌హుసేన్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

డీటీకి వినతి

అశ్వారావుపేటరూరల్: తమ డిమాండ్లను అంగీకరించాలని కోరుతూ స్థానిక రజకసంఘం నాయకులు డిప్యూటీ తహసీల్దార్ సుచిత్రకు వినతిపత్రం అందించారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక రింగ్ రోడ్ సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ డీటీకి డిమాండ్‌లతో కూడిన వినతిపత్రం అందించారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

పినపాక: మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో 65 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వారికి వెంకటేశ్వర్లు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. త్వరలోనే మరి కొంతమంది నాయకులు పార్టీలో చేరనున్నట్లు పాయం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పేరం వెంకటేశ్వరరావు, పరిమి వెంకటేశ్వరరావు, కొడాలి కృష్ణ, మద్దెల సమ్మయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

భద్రాచలంటౌన్: ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న చేపట్టనున్న బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని ఏఎస్పీ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లు దొర అన్నారు. పట్టణంలో రాజుపేట కాలనీలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆదినారాయణమూర్తి, కృష్ణ, మారయ్య, శేషు, రత్తమ్మ, పాపమ్మ, రమేష్ పాల్గొన్నారు.

అమలు చేయాలి

మణుగూరుటౌన్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని కాంట్రాక్ట్ కార్మికులకు ఒకటో కేటగిరి వేతనం అమలు చేయాలని, ఇతర చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సింగరేణి సివిల్ టూ సూపర్‌వైజర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వేణు, నర్సింహారావు, వెంకటేశ్వర్లు, శ్రీను, చారి, నరేశ్, సురేశ్, సూరిబాబు, రామచంద్రయ్య తదితరులున్నారు.

గ్రామాల్లో విస్తృత సేవలు



ర్యాలీ నిర్వహిస్తున్న పోస్టల్ సిబ్బంది

దుమ్ముగూడెం: గ్రామీణ ప్రాంతాల్లో పోస్టల్ శాఖ విస్తృతమైన సేవలను అందజేస్తోందని ఎంపీపీ రేసు లక్ష్మి, జెడ్పీటీసీ తెల్లం సీతమ్మలు అన్నారు. మంగళవారం పోస్టల్ డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో లక్ష్మీనగరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం భద్రాచలం పోస్టల్ ఏఎస్పీ వి.సుచెందర్ పోస్టల్ శాఖ అందిస్తున్న సేవల గురించి వివరించారు. ఆడపిల్లల భవిష్యత్తు కోసం సుకన్య సమృద్ధి యోజన పథకం, 399 రూపాయలు ఇన్సూరెన్స్ కడితే రూ.10 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకం తదితర సేవలను విశదపరిచారు. కార్యక్రమంలో దుమ్ముగూడెం సబ్ పోస్ట్ మాస్టర్ ఎస్‌వి.రావు, మేల్ వర్సీల్స్ ఆనంద గోపాల్, దుర్గాప్రసాద్, రిటైర్డ్ ఉద్యోగి శీరపు రమణారెడ్డి, పోస్టల్ సిబ్బంది, పోస్టల్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, ఏబీపీఎంలు పాల్గొన్నారు.

మత్తుకు దూరంగా ఉండాలి


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ రవీందర్

గుండాల: యువత డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాలకు అలవాటు పడి ఆరోగ్యాలు పాడు చేసుకోవద్దని గుండాల సీఐ రవీందర్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల కేంద్ర నాడీ వ్యవస్థపై పని చేసి శరీర అవయవాలతో పాటు మెదడుపై ప్రభావం చూపుతుందని, ఆ సమయంలో ఏం చేస్తున్నారో వారికే అర్థం కాక నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఎవరైనా డ్రగ్స్‌కు అలవాటుపడితే పోలీస్ వారి దృష్టికి తీసుకురావాలని, వారికి కౌన్సెలింగ్ చేసి మంచి మార్గంలో పయనించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిరోధక కమిటీని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గుండాల ఎస్సై కిన్నెర రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ యల్.నవీన జ్యోతి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

వాలీబాల్ కిట్ అందజేత

మణుగూరురూరల్: మండల పరిధిలోని రామానుజవరం గ్రామపంచాయతీ కొత్తమల్లేపల్లి గ్రామ యువకులకు రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్‌ను పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు సతీమణి రేగా సుధారాణి చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మహిళా నాయకురాలు తాళ్లపల్లి రజిత, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం..

మండలంలోని కూనవరం గ్రామపంచాయతీలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న తుర్రం రాజకుమారిని పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు సతీమణి రేగా సుధారాణి మంగళవారం పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.5 వేలను బాధితురాలికి అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఏ లక్ష్మణ్‌రావు, సర్పంచ్ ఏనిక ప్రసాద్, బీఆర్‌ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ బుద్ధరాజు నవీన్‌బాబు, రేగా రవి, గుంటక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడికి పూజలు


అన్నదానాన్ని ప్రారంభిస్తున్న సీఐ బాలాజీ వరప్రసాద్

మణుగూరురూరల్: పట్టణంలోని కూరగాయల మార్కెట్ అసోసియేషన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాకాంబర గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు మణుగూరు డీఎస్పీ ఎస్‌వి.రాఘవేంద్రరావు, సీఐ బాలాజీ వరప్రసాద్‌లు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని డీఎస్పీ, సీఐ చేతుల మీదుగా ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం డీఎస్పీ, సీఐలను ఉత్సవ కమిటీ సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్, కూరగాయల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.సాగర్, అసోసియేషన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అన్నదానం..

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట రామాలయం సెంటర్, మల్లెలమడుగు గ్రామ పంచాయతీలలో పలు వినాయక మండపాల వద్ద మంగళవారం ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. కార్యక్రమాలను మొండికుంట, మల్లెలమడుగు సర్పంచ్‌లు మర్రి మల్లారెడ్డి, కోడి కృష్ణవేణిలు ప్రారంభించారు. ఇంటిలిజెన్స్ ఏఎస్సై కాసరబాద శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, ఉపసర్పంచ్‌లు మేడవరపు సుధీర్, చావా వీరరాఘవులు పాల్గొన్నారు.

‘రోటరీ’ ఆధ్వర్యాన స్టాల్ ఏర్పాటు


స్టాల్‌ను ప్రారంభిస్తున్న జయంత్


భద్రాచలంఅర్బన్: పట్టణంలోని గోదావరి వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు వస్తున్న భక్తులకు సహకరించేలా రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా సారపాక అధ్యక్షుడు జయంత్ కుమార్ దాస్ స్టాల్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ స్టాల్‌లో భక్తులు, ఉద్యోగులకు టీ, తాగునీరు సమకూర్చనున్నట్లు జయంత్ కుమార్ తెలిపారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఐటీసీ సహకారంతో రోడ్లను పటిష్టం చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి గోవిందరావు, టౌన్ సీఐ నాగరాజురెడ్డి, ఐటీసీ అడ్మిన్ మేనేజర్ చంగళరావు, ఎస్సైలు మధుప్రసాద్, శ్రీనివాస్‌తో పాటు పాకాల దుర్గాప్రసాద్, నీలం మహాలక్ష్మి, పరిమి సోమశేఖర్, యడమకంటి సుధాకర్‌రెడ్డి, బిజ్జం శ్రీకాంత్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, ప్రసాద్, ఏసోబు, దిలీప్, రాము, గాదె మాధవరెడ్డి, మూర్తి, షేక్ అజీమ్ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ జయంతి

చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకుని మంగళవారం పలు చోట్ల కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ, పార్టీల, సంఘాల కార్యాలయాల్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం లాఠీలు, తుటాలు లెక్క చేయకుండా చాకలి ఐలమ్మ చేసిన పోరాటాలు స్ఫూర్తిదాయకమని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పలు పార్టీల నాయకులు, రజక సంఘం నేతలు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


చంద్రుగొండ: ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ రేవతి


అన్నపురెడ్డిపల్లి: నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు


బూర్గంపాడు: సారపాకలో ఐలమ్మ జయంతిని నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

క్లుప్తంగా

‘సీతమ్మ సాగర్’లో నిమజ్జనాలు బ్యాన్

దుమ్ముగూడెం: పర్ణశాల గ్రామంలో జరుగుతున్న సీతమ్మ సాగర్ ప్రాజెక్టు పనుల వల్ల ఈ సంవత్సరం వినాయక నిమజ్జనానికి అనుమతి లేదని, మండలంలోని అన్ని వినాయక విగ్రహాలను భద్రాచలంలోనే నిమజ్జనం చేయడానికి తగు ఏర్పాట్లు చేశామని సీఐ దోమల రమేష్ తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పలు సూచనలు చేశారు. విగ్రహాలను తీసుకెళ్లే వాహనాలపై మ్యూజికల్ సిస్టమ్స్‌తో పాటు డీజేలు పెట్టడానికి ఎటువంటి అనుమతులూ లేవని, సాయంత్రం 6 గంటల లోపు ప్రతీ విగ్రహం నిమజ్జనం జరగాలని సూచించారు.

తాగునీటి ఎద్దడి

ములకలపల్లి: మంగలిగుట్ట గ్రామంలో తాగునీటి కోసం గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. గ్రామానికి తాగునీరందించే మోటారు మరమ్మతులకు గురికావడంతో మూడు రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రజలు చేతిపంపుల ద్వారా నీటిని తెచ్చుకుంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి త్వరితగిన తాగునీటి పునరుద్ధరణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై స్థానిక సర్పంచ్ బైటి రాజేశ్ మాట్లాడుతూ.. మోటారు మరమ్మతులు చేపడుతున్నామని, నేడు (బుధవారం) నీటి సరఫరా కొనసాగిస్తామని తెలిపారు.

తెల్లదోమను నివారించాలి

చంద్రుగొండ: మిర్చిపంటను సర్వనాశనం చేస్తున్న తెల్లదోమ నివారణకు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖాధికారి ఏ.వినయ్ రైతులకు సూచించారు. మండలంలోని రావికంపాడు, గానుగపాడు, రేపల్లెవాడ గ్రామాల్లో ఆయన ఏఈఓలతో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో మిర్చిపంటను పరిశీలించారు. మండలవ్యాప్తంగా 4,500 ఎకరాల్లో రైతులు మిర్చి సేద్యం చేస్తున్నట్లు తెలిపారు. మిర్చిపంటలో లీఫ్‌కరల్ వైరస్ అధికంగా ఉన్నట్లు గుర్తించామని, తెల్లదోమ కారణంగా ఈ వైరస్ సోకుతుందని వెల్లడించారు. పూర్తిగా వైరస్ సోకిన మొక్కలను పీకివేయాలని, పాక్షికంగా ఉన్న వైరస్ నివారణకు మందులను పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓలు సాయిభాను, శ్రీనివాసరావు, రైతులు సురేష్, చందర్‌రావు, మల్లురావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆరోపణలు సరికావు

మణుగూరురూరల్: మండల పరిధిలోని విజయనగరంలో నివాసముంటున్న ఓ మహిళ ఇంటిని ఆక్రమించుకోవాలని చూసినట్లు వచ్చిన ఆరోపణలు సరైనవి కావని ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. సోషల్ మీడియాలో బీఆర్‌ఎస్ నాయకులైన జెడ్పీటీసీ పోశం నరసింహారావు, ముత్యంబాబులపై మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రాజకీయ లబ్ధి కోసమే అసత్య ఆరోపణలు చేస్తున్నారని సోమవారం రాత్రి ఓ ప్రకటనలో తెలిపారు. ఇదిలా ఉండగా పాయం ఆరోపణలు ఖండిస్తూ.. మంగళవారం మణుగూరు జెడ్పీటీసీ పోశం నరసింహారావు బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రాజకీయంగా ఎదుర్కోలేక నిందలు మోపుతున్నారని అన్నారు.

చేప పిల్లల పంపిణీ

దమ్మపేట: సమీకృత మత్స్య అభివృద్ధి పథకం ద్వారా మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మత్స్య శాఖ జిల్లా ఏడీ వీరన్న ఆధ్వర్యంలో చేప పిల్లలను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీటీసీ సభ్యులు పైడి వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఎంపీడీఓ నాగేశ్వరరావు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, నాయకులు యార్లగడ్డ బాబు, గాజుబోయిన యేసు, శ్రీను, వీరయ్య పాల్గొన్నారు.

దళితబంధు ఇవ్వాలి

అశ్వాపురం: మండలంలో అర్హులైన నిరుపేద దళితులకు దళితబంధు ఇవ్వాలని, గృహలక్ష్మి పథకంలో ప్రతి మండలంలో 20 శాతం ఇళ్లు కేటాయించాలని దళిత పోరాట హక్కుల సమితి ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్‌లో తహసీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాయపూడి రాజేష్, సీపీఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, ఏఐటీయూసీ నాయకులు సురేందర్‌రెడ్డి, ఈనపల్లి పవన్‌సాయి, డీహెచ్‌పీఎస్ నాయకులు చెలికాని శ్రీను, ఇరుగు శ్రీకాంత్, నరసయ్య, రాము, సురేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వైద్యులను నియమించాలి

చర్ల: చర్లలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నిపుణులైన వైద్యులతో పాటు సిబ్బందిని వెంటనే నియమించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొలగాని బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఎం ఆధ్వర్యంలో చర్లలోని బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. తక్షణమే ఎండీ జనరల్, ఇద్దరు గైనకాలజిస్టులతో పాటు 30 మంది నర్సింగ్ సిబ్బందిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. దీక్షలో పాల్గొంటున్న సీపీఎం మండల కమిటీ సభ్యులు మచ్చా రామారావు, బందెల చంటి, పామూరు బాలాజీ, శ్రీను, పొడుపుగంటి సమ్మక్క, వరలక్ష్మిలకు పూలదండలు వేసి రిలేనిరాహార దీక్షలను ఆయన ప్రారంభించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.